ధర్మఘంటి
జాతీయ తెలుగు దినపత్రిక
TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 254 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 1


**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరి చాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి

## నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఉపాధి కల్పన, వ్యాపార విస్తరణ కోసం ఈ ప్రణాళికలను ప్రకటించింది. దిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. గత 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. భారతదేశ విస్తృత డిజిటల్, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్,




### తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో

# కాంగ్రెస్ జోరు

- జగిత్యాలలో తల్లిపై కూతురు విజయం
- తొలి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు
- 776 మంది కాంగ్రెస్, 312 మంది బీఆర్ఎస్, 63 మంది బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు
- కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లెలో తల్లి గంగవ్వపై కూతురు సుమలత 91 ఓట్లతో విజయం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. సాయంత్రానికి వెలువడిన ఫలితాల సరళిని పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించారు. జగిత్యాల జిల్లా - మిగతా3లో

# ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు

## మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

- హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్
- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించిన సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న రేవంత్ రెడ్డి
- లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్ రెడ్డి, చిత్రంలో ప్రియాంక గాంధీ
- నన్ను కూడా అతిథిగానే పిలిచారు



హైదరాబాద్

హైదరాబాద్‌లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు. ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు పిలిచారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి - మిగతా3లో

# దూకుడు పెంచాలి



- గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలి
- తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్
- తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది
- 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు?
- ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి

ఢిల్లీ

తెలంగాణ బీజేపీ ఎంపీలు మరింత యాక్టివ్‌గా ఉండాలంటూ వారికి ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలన్నారు. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం మిస్సయింది. అది నాకు చాలా ఆవేదన కలిగించిందంటూ ఎంపీలతో మోదీ అన్నారు. తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది. 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు? అంటూ ప్రధాని మోదీ ప్రశ్నలు గుప్పించారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీ బలపడేలా దూకుడుగా పని చేయాలని సూచించారు. ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలి. కేంద్ర ప్రభుత్వ - మిగతా3లో



## నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది

- ‘కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేయలేదు
- నాన్ బెయిలబుల్ వారెంట్..
- తప్పుడు ప్రచారమన్న కొండా సురేఖ
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది

హైదరాబాద్

తనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందన్న కథనాలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. తనకు ఎలాంటి వారెంట్ జారీ కాలేదని.. కోర్టుకు హాజరు కావాలని మాత్రమే కబురు అందిందని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మండిపడ్డారామె. ఇదిలా ఉంటే.. - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు

- రూ.50 వేల కోట్ల బాండ్లు కొనుగోలు చేసిన ఆర్బీఐ
- తొలి విడతగా రూ. 50,000 కోట్ల ప్రభుత్వ బాండ్ల కొనుగోలు
- మొత్తం రూ. లక్ష కోట్ల నగదును వ్యవస్థలోకి పంపనున్న ఆర్బీఐ
- బ్యాంకులకు తగినంత నగదు అందిస్తామని ఆర్బీఐ గవర్నర్ హామీ



## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

- ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని
- ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు.
- సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరు
- ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## రూ.1.40 లక్షల కోట్లు ఆదా!



- ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకంపై కొందరు ఆందోళనల చెందుతున్నారు
- కానీ ఇథనాల్ కలిపిన పెట్రోల్ ఉపయోగించే కార్లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదు
- ఇప్పటికే.. దీనికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించాం

## అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారని హెచ్చరిక
- ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ




## సంపాదకీయం

# ఉపాధి ఉసురు తీస్తున్న ఎన్‌డిఏ

స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అబివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు. 2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే %-% ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది. గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి. ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది. ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే-నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

# తెలుగు భాషకు చార్లెస్ బ్రౌన్ సేవ



పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకుమంటూ, ఆరిపోవడానికి సిద్దంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చుకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 - డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడంలోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకి మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథాల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు. 1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహాభారతము", "శ్రీమద్భాగవతము"లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు. "హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మంత్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844లో "వసుచరిత్ర"', 1851లో "మనుచరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయించాడు. 1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్పటికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకులా డుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునఃప్రతిష్ట చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# ప్రజారోగ్య భద్రతే ప్రపంచ శాంతి మూలం



పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదనకు ఒక గౌరవప్రదమైన జీవనోపాధి లాంటి అంశాలపై వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనిస్తున్నాం. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారి పోతున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. నేడు ఉచిత పథకాలకు బదులుగా ఉచిత విద్య, వైద్యం కల్పించాలని పౌరులు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. అలాంటి వసతులు కల్పించిన ప్రభుత్వాలు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ ప్రధాన విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్ రోజున "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2025 ఇతివృత్తంగా "భరించలేని వైద్య ఖర్చులతో పెరుగుతున్న అనారోగ్య విసుగు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం లాంటి సదుపాయాలను ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా నిలపాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక పోకడలు లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసరమైన సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటు వ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సుసంపన్నం అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలు మూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్థిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.

# యూఎస్, యూకే కస్టమర్లే టార్గెట్ రూ. 14 కోట్లకు ముంచేశారు



బెంగళూరు పోలీసులు ఒక అంతర్జాతీయ సైబర్ క్రైమ్ సిండికేట్‌ను ఛేదించారు. మైక్రోసాఫ్ట్ టెక్నికల్ సపోర్ట్ సిబ్బందిగా నటిస్తూ వైట్‌ఫీల్డ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నటిస్తూ వందలాది విదేశీయులను మోసం చేస్తున్నారనే ఆరోపణలతో 21 మంది అనుమానితులను అరెస్టు చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం 21 మంది సిబ్బందిని స్థానిక కోర్టు ముందు హాజరుపరిచి పోలీసు కస్టడీకి తరలించారు. సైబర్ కమాండ్ స్పెషల్ సెల్ మరియు వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ విభాగం నుండి వచ్చిన అధికారులు నవంబర్ 14 - 15 తేదీలలో మస్క్ కమ్యూనికేషన్స్‌పై దాడి చేశారు. డెల్టా భవనం, సిగ్మా సాఫ్ట్ టెక్ పార్క్‌లోని ఆరవ అంతస్తులోని సంస్థ కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన ఆపరేషన్‌లో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లు , ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు కింగ్‌పిన్‌లు ఇప్పటికీ పరారీలో ఉన్నారు. అమెరికా, యూకేలలో 2022 నుండి ఈ దందా కొనసాగిస్తున్నారని దర్యాప్తు అధికారి ఒకరు తెలిపారు.

ఆగస్టు నుండి ఈ ముఠా అమెరికా, యూకేలలో కనీసం 150 మంది బాధితులను లక్ష్యంగా చేసుకుని, ఒక్కొక్కరిని బిట్‌కాయిన్ %ూువీ%లలో దాదాపు పదివేల డాలర్లు (సుమారు రూ. 13.5 కోట్లు) డిపాజిట్ చేయమని బలవంతం చేసినట్టు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. బాధిత కస్టమర్ల బ్యాంక్ వివరాలను సేకరించే ప్రక్రియలో ఉన్నామని ఒక సీనియర్ %ఖూ% అధికారి తెలిపారు. నిందితులు మైక్రోసాఫ్ట్ గ్లోబల్ టెక్నికల్ సపోర్ట్ సిబ్బంది అని చెప్పి 'ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (%ఖీజ%) ఉల్లంఘనలను' ఉల్లంఘించారంటూ బాధితులను భయపెట్టారు. ఈ నెపంతో, వారు నకిలీ భద్రతా పరిష్కారాలు , సమ్మతి విధానాల కోసం పెద్ద మొత్తాలను వసూలు చేశారు.

మస్క్ కమ్యూనికేషన్స్ ఆగస్టులో నెలకు రూ.5 లక్షలకు 4,500 చదరపు అడుగుల కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అమెరికా వినియోగదారులను లక్ష్యంగా ని హానికరమైన ఫేస్‌బుక్ ప్రకటనలిచ్చారు.ఇవి ఇతర చట్టబద్ధమైన భద్రతా హెచ్చరికలు లేదా సేవా లింక్‌లాగానే ఉంటాయి. కనిపించకుండా ఎంబెడెడ్ కోడ్ ఉంటుంది. ఒక వినియోగదారు ప్రకటనపై క్లిక్ చేయగానే మైక్రోసాఫ్ట్ గ్లోబల్ టెక్నికల్ సపోర్ట్ నుండి వచ్చినట్లు మెసేజ్ పాప్ అప్ అవుతుంది. నకిలీ హెల్ప్‌లైన్ నంబర్‌కూడా డిస్‌ప్లే అవుతుందని దర్యాప్తు అధికారులు వివరించారు. బాధితులు ఆ నంబర్‌కు కాల్ చేసినప్పుడు, వారి కంప్యూటర్ హ్యాక్ చేసి, %ఖూ% చిరునామా,బ్యాంకింగ్ డేటా చోరీ చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత వారు బిట్‌కాయిన్ %ూువీ%ల ద్వారా బాధితులను భారీ మొత్తాలు చెల్లించమని బలవంతం చేశారు. మస్క్ కమ్యూనికేషన్స్ 83 మంది ఉద్యోగులున్నారు. వారిలో 21 మంది సాంకేతిక సిబ్బంది ఈ స్కామ్‌లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. వారికి నెలకు రూ. 15,000 నుండి రూ. 25,000 వరకు జీతాలు చెల్లించారు. ఇదిలా ఉండగా, అహ్మదాబాద్‌కు చెందిన రవి చౌహాన్ అనే వ్యక్తి సుమారు 85 మంది సిబ్బందిని నియమించగా, అతన్ని గత నెలలో అరెస్టు చేయడంతో మొత్తం అరెస్టుల సంఖ్య 22కి చేరింది.

# అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి


ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైతే, మహిళలు వంటింటి ఆయుధాలతో (కిచెన్ టూల్స్)తో సిద్ధంగా ఉండాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ అనంతరం పేర్లు తొలగింపునకు గురైతే ఊరుకునేది లేదని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారని ఆమె హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారని ఆమె ఆరోపించారు. జాబితాలో మీ పేరు లేకపోతే మీ వంటగదిలో వాడే వస్తువులే మీ బలమని ఆమె పేర్కొన్నారు. మహిళలు ముందుండి పోరాడతారని ఆమె అన్నారు. మహిళలు బలవంతులా, బీజేపీ బలమైన పార్టీయా చూడాలనుకుంటున్నానని ఆమె వ్యాఖ్యానించారు. తాను లౌకికవాదాన్ని నమ్ముతానని ఆమె స్పష్టం చేశారు. బెంగాల్ ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో బీజేపీ డబ్బులు పంచుతోందని, ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను కూడా దింపుతోందని ఆమె విమర్శించారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు ఎన్నడూ ప్రజలను విభజించేలా వ్యవహరించలేదని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారని, ఇప్పుడు భారత పౌరులుగా మనం



దానిని నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# పాకిస్థాన్‌పై అమెరికా మరోసారి ప్రేమ.. 686 మిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందానికి ఆమోదం

పాకిస్థాన్‌కు భారీ సైనిక సాయం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. పాక్ వైమానిక దళానికి చెందిన %ఖీ%-16 యుద్ధ విమానాల ఆధునీకీకరణ కోసం సుమారు 686 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 5,700 కోట్లు) విలువైన ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా అత్యాధునిక టెక్నాలజీ, విడిభాగాలు, శిక్షణ వంటివి అందించనుంది. అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ యూఎస్ కాంగ్రెస్‌కు పంపిన లేఖను ఉటంకిస్తూ 'డాన్' పత్రిక ఈ వివరాలను వెల్లడించింది. ఈ ప్యాకేజీలో లింక్-16 వ్యవస్థలు, క్రిప్టోగ్రాఫిక్ పరికరాలు, ఏవియానిక్స్ అప్‌డేట్స్, సమగ్ర లాజిస్టికల్ సపోర్ట్ వంటివి ఉన్నాయి. ఈ ప్రతిపాదనపై యూఎస్ కాంగ్రెస్‌లో 30 రోజుల పాటు సమీక్ష జరగనుంది. ఈ కీలక పరిణామాలను భారత్ చాలా నిశితంగా గమనిస్తోంది. %ఖీ%-16 విమానాలను తయారు చేసే టెక్సాస్‌కు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీ ఈ ప్రాజెక్టుకు ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది. పాకిస్థాన్ %ఖీ%-16 విమానాల నిర్వహణ, కార్యాచరణ భద్రతను మెరుగుపరచడానికే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వల్ల ఈ ప్రాంతంలో సైనిక సమతుల్యత దెబ్బతినదని, తమ రక్షణ సన్నద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని తన లేఖలో పేర్కొంది.



ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అమెరికా, మిత్రపక్షాలతో కలిసి పనిచేసేందుకు పాకిస్థాన్‌కు ఈ టెక్నాలజీ ఉపయోగప డుతుందని తెలిపింది. ఈ ఆధునికీకరణతో %ఖీ%-16 విమానాల జీవితకాలం 2040 వరకు పెరుగుతుందని వివరించింది. 2021లోనే పాకిస్థాన్ ఈ అప్‌గ్రేడ్‌ల కోసం అభ్యర్థించినప్పటికీ, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా స్పందించలేదు. ఇప్పుడు ఈ ఒప్పందానికి ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## సామాన్యులకు తత్కాల్ టిక్కెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దాం: అశ్వినీ వైష్ణవ్



సామాన్యులకు సాధారణ, తత్కాల్ టిక్కెట్లు అందుబాటులో ఉండేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఒక ప్రశ్నకు గురువారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. తత్కాల్ టిక్కెట్ల జారీ విషయంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతను కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడించారు. ఆకామయ్ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నామని అన్నారు. ప్రస్తుతం 322 రైళ్లకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను వర్తింపజేశామని ఆయన అన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టిక్కెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని తెలిపారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ రైళ్ల టిక్కెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు


దేశ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక చర్యలు చేపట్టింది. బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను (లిక్విడిటీ) పెంచేందుకు, మార్కెట్ నుంచి రూ. 50,000 కోట్ల విలువైన ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసింది. గత వారం ప్రకటించిన ద్రవ్యపరపతి విధానంలో భాగంగా, మొత్తం రూ. లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఇందులో భాగంగా తొలి విడత కొనుగోలును డిసెంబర్ 11న పూర్తి చేసింది. రెండో విడతలో మరో రూ. 50,000 కోట్ల బాండ్లను డిసెంబర్ 18న కొనుగోలు చేయనుంది. దీనికి అదనంగా, డిసెంబర్ 16న ఫారెక్స్ స్వాప్ ద్వారా మరో 5 బిలియన్ డాలర్ల నగదును కూడా వ్యవస్థలోకి చొప్పించనుంది. ఇటీవల రూపాయి విలువ పతనం కాకుండా నిరోధించేందుకు ఆర్బీఐ పెద్ద ఎత్తున డాలర్లను విక్రయించింది. ఈ ప్రక్రియ వల్ల బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి భారీగా నగదు బయటకు వెళ్లిపోయింది. ఈ పరిణామం వడ్డీ రేట్లపై ఒత్తిడి పెంచుతుండటంతో, దాన్ని సరిదిద్దేందుకు ఆర్బీఐ ఈ తాజా చర్యలు చేపట్టింది. గత శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, "బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత సరిపడా ఉండేలా చూస్తాం. మానిటరీ ట్రాన్స్‌మిషన్ సక్రమంగా జరుగుతోంది, దానికి పూర్తి మద్దతు ఇస్తాం" అని స్పష్టం చేశారు. బ్యాంకులు సజావుగా పనిచేయడానికి అవసరమైన నిధులు అందుబాటులో ఉంచడమే తమ ప్రాధాన్యత అని ఆయన వివరించారు.

## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు




పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభలో బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. అయితే, షా ప్రసంగాన్ని ఉద్దేశించి రాహుల్ తాజాగా స్పందించారు. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని రాహుల్ అన్నారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని వ్యాఖ్యానించారు. 'నిన్న పార్లమెంటులో అమిత్‌షా జీ చాలా ఆందోళనగా కనిపించారు. ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. అమిత్‌షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఇది నిన్న దేశమంతా చూసింది. ఆయన ఏ ప్రశ్నకూ సరిగా సమాధానం ఇవ్వలేదు. వేటికీ ఆధారం చూపలేదు. మీడియా సమావేశంలో అమిత్‌షాని నాతో చర్చకు రావాలని సవాల్ విసిరాను. దానికి కూడా ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాలేదు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. కాగా, బుధవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాల పాటూ ప్రసంగించారు. ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. 'మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు' అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని 'హైడ్రోజన్ బాంబు'గా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. 'ప్రతిపక్ష నాయకుడు 'ఓటు చోరీ' గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు' అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు.

## రూ.1.40 లక్షల కోట్లు ఆదా!



ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ (ఈ-20 పెట్రోల్) వినియోగించడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనివల్ల పెట్రోల్ దిగుమతులు గణనీయంగా తగ్గుతుందని కేంద్ర రోడ్డు రవాణా %ు% రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ చెబుతూనే వచ్చారు. ఇప్పుడు తాజాగా ఈ చర్య కారణంగా... రూ. 1.40 లక్షల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని లోక్‌సభలో వెల్లడించారు. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకంపై కొందరు ఆందోళనలు చెందుతున్నారు. కానీ ఇథనాల్ కలిపిన పెట్రోల్ ఉపయోగించే కార్లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదని, ఇప్పటికే.. దీనికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఈ-20 పెట్రోల్ తక్కువ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. ఇది పెట్రోల్, డీజిల్ కంటే కూడా ఉత్తమంగా ఉందని గడ్కరీ అన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం వల్ల, ఇథనాల్‌లో ఉపయోగించే ముడి పదార్థాలైన చెరకు, మొక్కజొన్న మొదలైన వాటి వినియోగం పెరుగుతుంది. ఇది రైతులను ఆర్థికంగా ఎదిగేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం అమలు తర్వాత.. గతంలో ముడి చమురు దిగుమతులకు ఖర్చు చేసిన డబ్బు ఇప్పుడు రైతులకు చేరుతోందని, దీంతో అన్నదాతలు.. ఊర్జాదాతలు(%ఱజూవతీ్ణఏ +ఱజూవతీఉ%)గా మారారని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. గత 11 సంవత్సరాలలో.. ఇథనాల్ వినియోగం, సరఫరా కారణంగా 2014-15 నుంచి 2025 జూలై 2025 వరకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు రూ.1,40,000 కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాయని ఆయన అన్నారు.

## ఎస్.ఐ.ఆర్‌పై ఈసీ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఏడు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, అండమాన్ అండ్ నికోబార్, ఉత్తరప్రదేశ్,కేరళలో ఓటర్ల జాబితా సవరణ గడువు వారం రోజులకు పొడిగించింది. తమిళనాడు,గుజరాత్ (డిసెంబర్ 14), మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండమాన్ నికోబార్ దీవులు (డిసెంబర్ 18), ఉత్తర ప్రదేశ్ (డిసెంబర్ 26)కు పొడిగిస్తున్నట్లు తెలిపింది. కాగా, గోవా, లక్షద్వీప్, రాజస్థాన్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువు ఈరోజు ముగిసింది.

# హైదరాబాద్ గ్లోబల్ సినీ హబ్..
# రేవంత్‌తో చిరంజీవి ప్లాన్!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో రెండు రోజులునిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబస్ సమ్మిట్ ముగిసింది. రెండో రోజు అనేక మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. భారీగా పెట్టుబడులకు వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఇక ఈ సమ్మిట్‌కు సినిమా ఇండస్ట్రీ ప్రతినిధిగా వచ్చానని చెప్పిన చిరంజీవి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజన్‌ను ప్రశంసించారు. ఇండస్ట్రీ విజన్ చాలా బాగుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ వంటి ప్రముఖులు ఆధునిక స్టూడియోలను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గ్లోబల్ సమ్మిట్ వేదికపై అన్ని భాషల సినిమాలకు స్థానమివ్వాలని, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఒక సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి సంకల్పం ప్రతిష్ఠాత్మకమైందని చిరంజీవి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా వినోద రంగ అభివృద్ధికి వేవ్స్ కార్యక్రమం ద్వారా సహకారం అందిస్తున్నారు.సినీరంగానికి సంబంధించిన 24 శాఖలకు సంబంధించిన నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ సంస్థ అవసరమని చిరంజీవి సూచించారు. దీనితో తెలంగాణ వినోద రంగంలో యువ ప్రతిభలకు మంచి అవకాశాలు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. హైదరాబాద్ అందుబాటులో ఉన్న వనరులు, ట్రాన్స్‌పోర్ట్, మల్టీ లాంగ్వేజ్ కారణంగా గ్లోబల్ సినిమాల షూటింగ్‌కి అనువైన వాతావరణమని మెగాస్టార్ అభిప్రాయపడ్డారు.ఈ విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ పరిశ్రమపై గౌరవం, వారి విజయం ప్రశంసలను మెగా స్టార్ చిరంజీవి ముఖ్యంగా ప్రచారం చేశారు.రెండు రోజుల కార్యక్రమం సక్సెస్ అయింది. మొదటి రోజు 3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, రెండో రోజు మరో రూ.2 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఈమేరకు దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. మొత్తంగా సీఎం రేవంత్ తన 2047 విజన్ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

కోర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా..

తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమిట్‌లో అంచనా వేసిన రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటులో రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన ప్రణాళికలు ప్రతిపాదించబడ్డాయి. ఈ అభివృద్ధి వ్యూహం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ



సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.డాక్యుమెంట్‌లో రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి (కోర్: నగర పరిసరాలు, ప్యూర్: పెద్ద పట్టణాలు, రేర్: గ్రామీణ వ్యవసాయ ప్రాంతాలు) ప్రతి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ విధానం పేదరిక నిర్మూలన, పెట్టుబడుల ఆకర్షణ, పాలనా పారదర్శకత వంటి అంశాలను కేంద్రీకరించి సమగ్ర సాంకేతిక, సామాజిక ప్రగతిని లక్ష్యంగా పెట్టుకున్నది.తయారీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల మందికి పైగా ప్రజలను సలహా కోసం అనుమతించి, అభిప్రాయాలు సేకరించింది. ప్రజల భాగస్వామ్యం కారణంగా ఈ డాక్యుమెంట్ నమ్మదగిన, సమర్థవంతమైన మార్గదర్శకంగా నిలిచి, తెలంగాణ అభివృద్ధి పథం అంతర్జాతీయ పాఠ్యాంశంగా మారడం సాధ్యమవుతుందన్న విశ్వాసం ఉంది.సమిట్‌లో పాల్గొన్న అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వేత్తలు తెలంగాణ మోడల్‌ను విశిష్టతగా అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, పెట్టుబడుల అందుబాటు వద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాతావరణం ప్రతిష్ఠాత్మకంగా పొందుపరిచారు. భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రైపోర్ట్, బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్లు వంటి ఆధునిక మౌలిక నిర్మాణాలు రాష్ట్ర ప్రగతికి కీలక మార్గదర్శకాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాజెక్టులు పెట్టుబడులు, పరిశోధన, ప్రగతి వాతావరణాల్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.వివిధ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి విషయాలను ప్రధాన ప్రముఖ అంశాలుగా ఉంచి సమగ్ర సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల శుభ్రత, టూరిజం అభివృద్ధి వంటి రంగాలు కూడా దీర్ఘకాలిత లక్ష్యాలుగా పేర్కొన్నాయి.ప్రభుత్వం పలు కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. తెలంగాణలో అభివృద్ధితో ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి అవకాశాలు అందాలని స్పష్టంగా భావిస్తోంది. మొత్తంగా రేవంత్ విజన్ డాక్యుమెంట్ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, వ్యాపారుల ప్రశంసలు అందుకోవడంతోపాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను రాబట్టింది.

# ఆ నగరం చుట్టూ 70 కి.మీ రింగు రోడ్డు..
# మార్చిలో పనులు ప్రారంభం, మారనున్న రూపురేఖలు

**వరంగల్ :** వరంగల్ నగరానికి మహర్దశ పట్టనుంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న 70 కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణానికి వచ్చే ఏడాది మార్చి నాటికి శంకుస్థాపన జరగనుంది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణంపై కేంద్రం సానుకూలత చూపడంతో.. ఔఊ-563 విస్తరణతో కలిపి ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. తెలంగాణ రెండో రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మోక్షం లభించనుంది. ఇటీవల నర్సంపేటలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు కల్లా వరంగల్ రింగురోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. 70 కిలోమీటర్ల మేర ప్రతిపాదించబడిన ఈ రింగురోడ్డులో.. గతంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేవలం 29 కిలోమీటర్ల ఉత్తర భాగం మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతకాలం కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం పరిశీలనలోకి తీసుకుంది.ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్ నగరం చుట్టూ 70 కిలోమీటర్ల రింగురోడ్డు ప్రతిపాదన వచ్చింది. ఆ సమయంలో జిల్లాల్లో అవుటర్ రింగురోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు లేవు. నేషనల్ హైవే-163 రహదారి ములుగు-ఏటూరునాగారం మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నానికి వెళ్లాల్సి రావడంతో వరంగల్ నగరం మధ్యలో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు బైపాస్ నిర్మాణం ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవుటర్ రింగురోడ్డు ఆలోచనను కేంద్రానికి చెప్పగా.. ఎన్‌హెచ్-163 రెండు రాష్ట్రాల మధ్య కీలకమైన రోడ్డు కావడంతో మొత్తం ఔటర్‌ను చేపట్టలేమని కేంద్రం తెలిపింది. కేవలం బైపాస్



అవసరమైన భాగం వరకు మాత్రమే అంటే 29 కిలోమీటర్ల అవుటర్ రోడ్ నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించి పూర్తి చేసింది. జగిత్యాల మీదుగా ఖమ్మం వైపు వెళ్లే ఔఊ-563 రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి కూడా వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున భవిష్యత్తులో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ బైపాస్ ఆలోచన చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న అవుటర్ దక్షిణ భాగం నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. దీంతో ఔఊ-563 నాలుగు లైన్ల విస్తరణ పనులతో కలుపుకొని బైపాస్ స్థానంలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మిగిలిన 41 కిలోమీటర్లలో సుమారు 33 కిలోమీటర్ల అవుటర్ భాగం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ 70 కిలోమీటర్ల రింగురోడ్డు పూర్తి అయితే వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.

## రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..
## బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో
## రూ.1685 కోట్లు పంపిణీ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్‌మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

## తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

-మొదటిపేజీ తరువాయి

కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తల్లి, కుమార్తె మధ్య పోటీ నెలకొంది. రిజర్వేషన్‌లో బీసీ మహిళకు కేటాయించడంతో శివరాత్రి గంగవ్వను బీఆర్ఎస్ బలపరచగా, ఆమె కుమార్తె సుమలతను కాంగ్రెస్ బలపరిచింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో తల్లి గంగవ్వపై కుమార్తె సుమలత 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగగా, ఏకగ్రీవాలతో కలుపుకుని 776 మందికి పైగా కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 312 మంది, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 63 మంది, ఇతరులు బలపరిచిన 164 మంది అభ్యర్థులు విజయం సాధించారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు 12,960 మంది అభ్యర్థులు, 27,628 వార్డులకు 65,455 మంది పోటీ పడ్డారు. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో సర్పంచ్ అభ్యర్థులకు ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. లాటరీ తీయడంతో డ్రాలో బీఆర్ఎస్ మద్దతుదారు ఇండ్ల రాజయ్య విజయం సాధించారు.

## దూకుడు పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి. నిత్యం ప్రజలతో నిరంతర సంబంధాలు ఉండాలంటూ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఎంపీలకు ప్రధాని మోదీ హితబోధ చేశారు. కాగా, ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ విందు ఏర్పాటు చేశారు. ప్రధాని అధికారిక నివాసంలో విందు కార్యక్రమం జరగనుంది. విందు ఏర్పాట్లను కేంద్ర మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఎంపీలను సమన్వయం చేసే బాధ్యతలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకి అప్పగించారు. విందు కార్యక్రమంలో 54 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక కేంద్రమంత్రి కూర్చునే ఏర్పాట్లు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని.. ఎన్డీఏ భాగస్వామి పక్షాల మధ్య మరింత సమన్వయం, ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై మోదీ మాట్లాడనున్నారు.

## ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు



-మొదటిపేజీ తరువాయి

సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు.

ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం.

ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు

ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు.

మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్? మెస్సీ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు. కేవలం ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ కమిషనరేట్‌కు సంబంధించిన పోలీసులు సుమారు 2వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫలక్‌నూమా ప్యాలెస్‌లో మెస్సీ బస : భద్రత ఏర్పాట్లలో పోలీసులకు అదనంగా స్టేడియం లోపల వెయ్యి మంది వాలంటీర్లు డ్యూటీలో ఉంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఫైనల్? అయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫలక్?నూమా ప్యాలెస్?ను తాజ్? హెూటల్స్? యాజమాన్యం నిర్వహిస్తోంది.

టికెట్?లు పా ?లు ఉన్నవారికే అనుమతి : ఫలక్?నూమా ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు అక్రమంగా వచ్చేందుకు అవకాశమున్న ప్రాంతాలను పోలీసులను గుర్తిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. పాస్?లు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమితించలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది”



-మొదటిపేజీ తరువాయి

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నుంచి కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందని తొలుత ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఈ పరిణామం చోటు చేసుకుందన్నది ఆ ప్రచార సారాంశం. “గురువారం (డిసెంబర్ 11, 2025) ఈ కేసు విచారణకు రాగా, నిందితురాలి గైర్హాజరును న్యాయమూర్తి తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఆమెను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించారు” అని ఆ ప్రచారంలో ఉంది. అయితే దానిని కొండా సురేఖ కాసేపటికి ఖండించారు. “కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేయలేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది. నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది” అని అన్నారామె. కేసు వివరాల్లోకి వెళితే.. తనపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించాయని కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశకు చేరుకుంది. గురువారం రోజున విచారణ ప్రారంభం కావాల్సి ఉండగా, నిందితురాలైన కొండా సురేఖ కోర్టుకు రాలేదు. ఆమె గైర్హాజరుకు సంబంధించి న్యాయస్థానానికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం, మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేయకపోవడాన్ని కోర్టు తప్పుబట్టినట్లు తెలుస్తోంది.

# పీకాన్ గింజల ఆరోగ్య ప్రయోజనాలు



జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌ల గురించి మనకు బాగా తెలుసు, కానీ పీకాన్ నట్స్ గురించి చాలా మందికి తక్కువ అవగాహన ఉంది. ఈ రుచికరమైన గింజలు కేవలం తీపి వంటకాల్లో ఉపయోగించడానికి మాత్రమే కాదు, అవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌ల గురించి మనకు బాగా తెలుసు, కానీ పీకాన్ నట్స్ గురించి చాలా మందికి తక్కువ అవగాహన ఉంది. ఈ రుచికరమైన గింజలు కేవలం తీపి వంటకాల్లో ఉపయోగించడానికి మాత్రమే కాదు, అవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పోషకాల నిధి. ఈ చిన్న గింజలు మన శరీరానికి అందించే ఆ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. పీకాన్ గింజలు ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, ముఖ్యంగా ఒలిక్ యాసిడ్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండి ఉంటాయి. ఈ కొవ్వులు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు తగ్గుతాయి.పీకాన్ గింజలలో విటమిన్ ఇ,పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కణాల నష్టాన్ని నివారిస్తాయి. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేసి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. పీకాన్ గింజలు విటమిన్ ఇకి మంచి వనరు. విటమిన్ ఇ మెదడు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అల్జీమర్స్ వంటి న్యూరోడిజనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పీకాన్ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమైనది. ఈ గింజల్లో కొవ్వు ఉన్నప్పటికీ, అవి సంతృప్తినిస్తాయి. రోజూ కొద్ది మొత్తంలో పీకాన్ గింజలను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయదు, తద్వారా అధిక కేలరీల వినియోగాన్ని తగ్గించి, బరువు నియంత్రణకు సహాయపడతాయి. ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. పీకాన్ గింజల్లోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి, తద్వారా టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి. వీటిలో ఉండే మెగ్నీషియం నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గించి, కండరాల తిమ్మిరిని నివారించడానికి సహాయపడుతుంది. పీకాన్ నట్స్ ముఖ్యంగా మాంగనీస్, రాగి వంటి ముఖ్యమైన ఖనిజాలకు అద్భుతమైన వనరు. ఈ ఖనిజాలు జీవక్రియ ప్రక్రియలకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి చాలా అవసరం. రోజువారీ ఆహారంలో పీకాన్ గింజలను కొద్ది మొత్తంలో చేర్చుకోవడం ద్వారా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వాటిని స్నాక్స్‌గా, సలాడ్‌లపై, అల్పాహారంగా కూడా తీసుకోవచ్చు.

## బీట్‌రూట్ ఆకుల్లో ఆరోగ్యం..



మనం సాధారణంగా బీట్‌రూట్ దుంపను మాత్రమే ఆహారంలో భాగంగా తీసుకుంటాం. కానీ, పోషకాహార నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, బీట్‌రూట్ దుంప కంటే దాని ఆకులు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని చాలా మందికి తెలియదు. మనం సాధారణంగా బీట్‌రూట్ దుంపను మాత్రమే ఆహారంలో భాగంగా తీసుకుంటాం. కానీ, పోషకాహార నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, బీట్‌రూట్ దుంప కంటే దాని ఆకులు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని చాలా మందికి తెలియదు. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ ఆకుకూరను నిర్లక్ష్యం చేయడం వల్ల మనకు తెలియకుండానే గొప్ప పోషకాహారాన్ని కోల్పోవడం అవుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఎముకల సాంద్రతను పెంచి, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరచడానికి, వయసుతో పాటు వచ్చే మాక్యులర్ డిజనరేషన్‌ను నివారించడానికి తోడ్పడుతుంది. ఈ ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి అనేది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, జలుబు మరియు ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడానికి చాలా అవసరం. నిత్యం వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల శారీరక శక్తి పెరుగుతుంది. బీట్‌రూట్ ఆకులు పొటాషియం అద్భుతమైన వనరు. పొటాషియం రక్త నాళాలను సడలించి, రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటే, గుండెపై ఒత్తిడి తగ్గి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాక, వీటిలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎక్కువ ఫైబర్ కలిగి ఉండటం వల్ల, బీట్‌రూట్ ఆకులు జీర్ణక్రియకు చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను నివారించి, ప్రేగు కదలికలను మెరుగుపరుస్తాయి. అలాగే, వీటిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా పొట్ట నిండిన భావన కలిగి, అతిగా తినడం తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి లేదా నియంత్రించడానికి సహాయపడుతుంది. ఈ ఆకులను సాధారణంగా పాలకూర, మెంతి ఆకుల్లాగే కూరలు, పప్పులు, పరోటాలు, సలాడ్లలో ఉపయోగించవచ్చు. వాటిని ఉడికించడం కంటే, తక్కువ నూనెతో వేయించడం ద్వారా పోషకాలు నష్టపోకుండా కాపాడుకోవచ్చు. బీట్‌రూట్ దుంపకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, దాని ఆకులకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మన శరీరానికి అదనపు పోషక విలువలను అందించవచ్చు. ఇకపై ఈ ఆకులను పారేయకుండా, మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## తరచూ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారా?



చలికాలంలో మన శరీరంలో రోగనిరోధక శక్తి క్షీణిస్తుంది. తర్వాత తరచూ మనం వైరల్ జ్వారాల భారీన పడుతుంటాం. అయితే ఈ సీజన్ వ్యాధులను ఎదుర్కొని మనం ఆరోగ్యంగా ఉండడం చాలా అవసరం. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంచుకొని ఈ వ్యాధులకు చెక్ పెట్టేందుకు ఆరోగ్య నిపుణులు కొంతి ఇంటి చిట్కాలను తెలియజేశారు. శీతాకాలంలో, సూర్యరశ్మి లేకపోవడం, చలి, పొడి గాలి కారణంగా మన శరీరంలో రోగనిరోధక శక్తి లోపిస్తుంది. తద్వారా జలుబు, దగ్గు, వంటి వైరల్ జ్వరాలు అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి.ఈ వైరల్ జ్వరాలను నివారించడానికి ప్రజలు తరచుగా హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తారు.కానీ కొన్ని ఆయుర్వేద మూలికలతో మన ఇంట్లోనే ఈ సమస్యల నుంచి ఉపసమనం పొందే ఔషదాలను తరయారు చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం మనకు తులసి మాత్రమే అవసరం అవుతుంది. ఇన్‌స్ట్రాగ్రామ్‌లో షేర్ చేయబడిన ఆరోగ్య నిపుణుల పోస్ట్ ప్రకారం.. ఒక లీటరు నీటిని తీసుకొని, అందులో 20-25 చూర్ణం చేసిన తులసి ఆకులు, 3 నుండి 5 లవంగాలు వేయమని ఆయన చెబుతున్నారు. ఆ నీరు బాగా మరిగిన తర్వాత, దానిని వడకట్టి ఒక గ్లాస్‌లోకి తీసుకొని ప్రతి అరగంటకు ఒకసారి తాగడం వల్ల శరీంలో రోగనిరోధక శక్తి పెరిగి.. సీజనల్ వ్యాధుల భారీ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయన చెబుతున్నారు. తులసితో తయారుచేసిన ఈ కషాయం వైరల్ జ్వరాన్ని తగ్గించడమే కాకుండా గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యల నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. తులసి, లవంగాల లక్షణాలు వైరల్ జ్వరాలను తగ్గించడంలో సహాయపడతాయి. తులసి యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి.అయితే లవంగాలు జలుబు, జ్వరాలను తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. తులసి, లవంగాల కషాయం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, అలాగే గ్యాస్,ఆమ్లత్వం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.అలాగే ఒత్తిడిని తగ్గించడంలో, మంచి మానసిక స్థితిని నిర్వహించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంలో, శ్వాసకోశ వ్యాధులను నివారించడంలో, శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా సహాయపడుతుంది.

## పొద్దున్నే చాయ్ బిస్కెట్లు తింటున్నారా..?



రోజువారీ అలవాటైన టీతో బిస్కెట్లు తినడం ఆరోగ్యానికి హానికరం. శుద్ధి చేసిన పిండి, చక్కెరతో నిండిన బిస్కెట్లు రక్తంలో చక్కెరను అకస్మాత్తుగా పెంచుతాయి, జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇది ఆమ్లత్వం, బరువు పెరుగుట, దీర్ఘకాలంలో మధుమేహానికి దారితీయవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో సోంపు నీరు, ధనియా వాటర్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను ఎంచుకోవడం ఉత్తమం. మన దేశంలో చాలా మందికి రోజువారీ అలవాటు టీతో బిస్కెట్లు తినడం. ఉదయం నిద్రలేవగానే కప్పు టీ కడుపులో పడితేనే మరో పని ముట్టుకుంటారు. టీతో పాటు బిస్కెట్లు తినడం కూడా మంచిదని భావిస్తారు. అయితే, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సాధారణ అలవాటు ఆరోగ్యానికి అంతే ప్రమాదకరం. టీ, బిస్కెట్ కలిపి తినటం వల్ల జీర్ణవ్యవస్థ, రక్తంలో చక్కెర, జీవక్రియపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మార్కెట్లో లభించే బిస్కెట్లలో ఎక్కువ భాగం శుద్ధి చేసిన పిండి, అదనపు చక్కెర, ఉప్పు, ప్రిజర్వేటివ్‌లతో తయారు చేస్తారు. అలాంటి బిస్కెట్లు టీతో తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరుగుతుంది. శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఉదయాన్నే టీ, బిస్కెట్ తీసుకోవటం వల్ల టీలోని కెఫిన్, టానిన్లు ఖాళీ కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి. బిస్కెట్లలోని శుద్ధి చేసిన పిండి, చక్కెర ఆమ్లత్వాన్ని, గుండెల్లో మంటను మరింత ప్రేరేపిస్తాయి. అదనంగా, ఉదయం పూట చక్కెర లేదా శుద్ధి చేసిన కార్బ్ బిస్కెట్లు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, ఆ తర్వాత క్షీణిస్తాయి. ఈ అలవాటు దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత, మధుమేహానికి దారితీస్తుంది. టీ, బిస్కెట్ల కలయిక పేగులలోని మంచి బ్యాక్టీరియాను బలహీనపరుస్తుంది. జీర్ణ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. బరువు, గ్యాస్, కడుపు ఉబ్బరంకు దారితీస్తుంది. అదనంగా, టీలోని టానిన్లు నీటి నిలుపుదలను పెంచుతాయి. బిస్కెట్లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది. మరోవైపు శుద్ధి చేసిన పిండి, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు కలిగిన బిస్కెట్లు ఉదయాన్నే తినటం వల్ల కొవ్వును నిల్వ చేస్తాయి. ఇది క్రమంగా బొడ్డు కొవ్వు, బరువు పెరగడానికి దారితీస్తుంది.

# రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు

**భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్ పో లా ఉంది**




**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్ పో లాగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు విమర్శించారు. ఫ్యూచర్ సిటీ వేదికగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో పరువు పోగొట్టుకున్నదని అన్నారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందని ఎద్దేవా చేశారు. విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. విజన్ డాక్యుమెంట్ ప్రిపరేషన్ లో కమిట్మెంట్ లేదు. ఆ డాక్యుమెంట్ కు శాంటిటీ లేదని అన్నారు. అక్షరాలు, అంకెలు, రంగు రంగుల పేజీలతో అర్థం లేకుండా అల్లిన అబద్ధాలు, అర్ధ సత్యాల 'విజన్ లెస్' డాక్యుమెంట్ అది అని అన్నారు. రెండేళ్ల పాలన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడానికి రేవంత్ రెడ్డి చేసిన పీఆర్ స్టంట్ గ్లోబల్ సమ్మిట్ అని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అని మూడు నెలల నుంచి ఊదరగొట్టారని.. 18 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 5వేల మంది విదేశీ ప్రతినిధులు వస్తరు అన్నారని.. మంత్రులు పోయి ఒక్కో ముఖ్యమంత్రికి స్వయంగా ఆహ్వాన పత్రికలు అందించారని గుర్తుచేశారు. కనీసం ఒక్క ముఖ్యమంత్రి రాలేదు, 5వేల మంది విదేశీ రిప్రెజంటేటివ్స్ రాలేదు. ఒక్క మీ పార్టనర్ డీకే శివకుమార్ తప్ప అని అన్నారు. చివరకు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ ఎంపీలు కూడా రాని పరిస్థితి ఉందని విమర్శించారు.గ్లోబల్ సమ్మిట్‌లో గ్లోబల్ రిప్రెజెంటేటివ్స్ కరువయ్యారని అన్నారు. ఆఖరుకు ఎంబీఏ విద్యార్థులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కోట్ వేసి తెచ్చి కూర్చోబెట్టారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కాదు అది లోకల్ సమ్మిట్.. అట్టర్ ఫ్లాప్ పొలిటికల్ షో ఇది అని విమర్శించారు. ఫార్మా సిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ అని, ఆ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల కోసం గ్లోబల్ సమ్మిట్ అని.. అందమైన కట్టుకథ అల్లినవు రేవంత్ రెడ్డి? బయో స్కోప్ సినిమా చూపించావు.. భూముల స్కాం అయిపోయింది.. పవర్ స్కాం అయిపోయింది.. లిక్కర్ స్కాం అయిపోయింది.. ఇప్పుడు ఇగ రియల్ ఎస్టేట్ స్కాం మొదలు పెట్టిండు అని మండిపడ్డారు. రేవంతు గ్లోబల్ సమ్మిట్ పెట్టింది ఫోర్త్ సిటీ వైపు రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కోసమే కానీ, పెట్టుబడుల కోసం కాదు అని అందరికీ అర్థం అయ్యిందని అన్నారు.ఫార్మా సిటీ పక్క భూములు ముందుగానే మీ బినామీలతో కొనిపించి లే అవుట్లు చేసి రెడీగా పెట్టుకున్నాడని అన్నారు. ఇప్పుడు అక్కడ గ్లోబల్ సమ్మిట్ అని పెట్టి, ఆ భూములను తెగ నమ్మడానికి ప్లాన్ వేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాం కు తెరతీశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు తెచ్చింది లేదు, ఉద్యోగాలు ఇచ్చింది లేదు. రెండేళ్లుగా పెట్టుబడుల పేరిట కట్టు కథలు తప్ప చేసింది ఏం లేదని అన్నారు.2024 జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల మంత్రి దావోస్ సమావేశానికి వెళ్లారని తెలిపారు. 40,232 కోట్ల పెట్టుబడులు సాధించినం అని, 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తయని చెప్పారని గుర్తుచేశారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని నిలదీశారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్ -2024 నిర్వహించిందని గుర్తుచేశారు. 100 దేశాల కంపెనీలు పాల్గొన్నరూ, 20 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నం అని డబ్బా కొట్టారని తెలిపారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. జనవరి 2025 వరల్డ్ ఎకనామిక్ ఫోరం దావాస్ లో జరిగిన సమావేశం సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారని తెలిపారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నం అని అక్కడ ఎంతో తిరిగినట్లు, ఎంతో కష్ట పడ్డట్లు సూటు బూటు వేసుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెట్టించుకున్నారని పేర్కొన్నారు. అంతా అయిపోయినంక 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు లక్షా డెబ్బై ఎనిమిది వేల కోట్ల (1.78లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్నదని ఘనంగా ప్రకటించారని.. ఈ ఒప్పందాల ద్వారా 49,550 ఉద్యోగాలు వస్తయి అన్నరని తెలిపారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు.పెట్టుబడులు తెస్తం అని రెండు సార్లు దావోస్ పోయిండు. అమెరికా పోయిండు. సౌత్ కొరియా పోయిండు. ఆస్ట్రేలియా పోయిండు, సింగపూర్ పోయిండు, జపాన్ పోయిండు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని హరీశ్‌రావు నిలదీశారు. నిన్న, మొన్న రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్ లో ఏకంగా 5లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు, వేల సంఖ్యలో ఉద్యోగాలు అంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాలు విసిరారు. దమ్ముంటే స్వీకరించాలని అన్నారు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి నువ్వు తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దావోస్ పెట్టుబడులు, అమెరికా, సౌత్ కొరియా, జపాన్, సింగపూర్ కంపెనీలు ఎక్కడకు పోయాయి, పెట్టుబడులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

**3.3 కేజీల గంజాయి స్వాధీనం..**

**ముఠాలోని 10 మందిపై కేసు నమోదు..**



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టునీడన ఇక్కడే కలిశాం అన్నట్లుగా.. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి పేరున హైదరాబాద్‌కు వచ్చి గంజాయి అమ్మకాల ముఠాగా ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్న గంజాయి అమ్మకాలను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్‌టీమ్ రట్టు చేసింది. వివరాల్లోకి వెళితే..నిత్యవసర సరుకులను ఇంటింటికి చేరవేసే బింకిట్ డెలివరీ బాయ్స్ గా ఉద్యోగం చేస్తూ మరో పక్కా అవసరమున్న వారికి గంజాయి రవాణ చేస్తు సొమ్ము చేసుకోవడం చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి అమ్మకం ముఠాను ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి టీమ్ బుధవారం పట్టుకున్నారు. ఒరిస్సా, ఖమ్మం, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు పది మంది ఉపాధి కోసం వచ్చారు. వీరంత కలిసి హోటల్, సర్వీస్ అపార్ట్‌మెంట్‌ల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరి మద్యం పరిచయం ఏర్పడిరది. అందరికి గంజాయి అలవాటు ఉంది. గంజాయి అమ్మకందార్ల వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని సేవించే వారు. ఇలా మనం కొనుగోలు చేయడం కన్నా అందరం కలిసి గంజాయిని తెప్పించుకొని అమ్మకాలు చేపడుతామని ప్రయత్నాలు మొదలేట్టారు. బీదర్, ఒరిస్సా నుంచి గంజాయి తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేసుకొని తీసుక వచ్చి మాదాపూర్, బంజారా హీల్స్,మరికొన్ని ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు సాగిస్తు వచ్చిన లాభాలను పంచు కుంటున్నారు.గంజాయి అమ్మకందార్లుగా చెలమణి అవుతే కష్టమని భావించిన వీరంతా డెలివరీ బాయ్స్‌గాను, హోటళ్లలో పని చేస్తూ వెనుక నుంచి గంజాయి అమ్మకాలు చేపడుతున్న వీరిని బుధవారం ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీమ్ పట్టుకుంది. నిందితుల వద్ద నుంచి 3.3 కేజీల గంజాయితోపాటు 6 సెల్‌ఫోన్లను, రెండు టూవీలర్స్‌ను సీజ్ చేశారు. వీరంతా బంజారాహిల్స్‌లోని ఎస్ఎస్ కాంప్లెక్స్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. శ్రీకాంత్ (కర్ణాటక), కిశోర్ (మణికొండ), ఉమేష్ కుమార్ (ఒరిస్సా), సయ్యద్ అన్వర్ (ఖమ్మం), సింహచలరావు (ఒరిస్సా), అమర్ (కర్ణాటక) జోయ అలీ (కర్ణాటక) మహ్మమద్ అలీ (కర్ణాటక) ఇర్ఫాన్ (కర్ణాటక), బాబుల్‌పురి (కర్ణాటక)లపై ఎస్టీఎఫ్ ఏ టీమ్ కేసు నమోదు చేశారు. వీరిలో పై అరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. గంజాయి నిందితులను బంజారాహీల్స్ ఎక్సైజ్ స్టేషల్ అప్పగించారు. డెలివరి కంపెనీలకు ఎన్‌ఫోర్స్ మెంట్ నుంచి లేఖలు.. డెలివరీ బాయ్స్ ముసుగులో గంజాయి, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరపడం నేరంగా పరిగణించబడుతుందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అన్నారు. ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి సిబ్బందిని నిత్యవసర సరుకులను ఇంటింటికి సరఫరా చేసే బాయ్స్ గంజాయి అమ్మకాలు చేపట్టడాన్ని బయట పెట్టిన ఈ టీమ్ డైరెక్టర్ అభినిందించారు. బ్లింకిట్ సరుకుల డెలివరీ కంపెనీతో పాటు ఇతర పదార్థాలను సరఫరా చేసే కంపెనీలకు కూడ లేఖలు రాయాలని ఎక్సైజ్ అధికారులను అదేశించారు. చేస్తున్న వృత్తి ముసుగులో గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని డైరెక్టర్ కోరారు. డెలివరీ కంపెనీలు వారి సర్వీస్ బాయ్స్ వద్ద గంజాయి, డ్రగ్స్ లభిస్తే చాల కఠినంగా నిర్ణయాలు ఉంటాయని డైరెక్టర్ అన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మినోళ్ల గొంతు కోస్తున్న మంథని ఎమ్మెల్యే

**మంథని :** ఇరువై ముప్పై ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ము కున్న నాయకుల గొంతు కోసిన చరిత్ర మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌కు ప్రజల్లో నమ్మకం విశ్వాసం కోల్పోయినట్లు కన్పిస్తోందని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెప్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ పెద్ద మోసగాడు ఐస్ గడ్డతో చంపేస్తడని చెప్పితే పెడచెవిన పెట్టే ఈ సమాజం, కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయ కులు కార్యకర్తలు అర్థం చేసుకుంటలేరని ఆయన అన్నారు. ఇందుకు ఈసారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికే నిలువెత్తు నిదర్శన్నామన్నారు. మూడోసారి మంత్రిగా 40ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్న కుటుంబం వాళ్లు పెట్టిన క్యాండేట్లు గెలుస్తలేరని నిర్ణయం అయి నమ్మినోళ్ల గోంతులు కోశాడని ఆయన అన్నారు. మంత్రి అయిన తర్వాత మొదటిసారి మంథనిలో నిర్వహించిన ర్యాలీలో గొప్ప గొప్ప శ్లోకాలు చదివాడని, ఈసారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తాము చెప్పిన వారు మాత్రమే ఊరికి ఒక్కరే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఉంటారని, గతంలో ఊరికి ఇద్దరు ముగ్గురు నిలబడితే బీఆర్ఎస్ వాళ్లు గెలిచారని, అలాంటి పరిస్థితి ఇప్పుడు ఉండదని నమ్మించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాట తప్పాడని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ఈసారి ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కోల్పోయామని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ 30ఏండ్లుగా పార్టీ జెండా మోసిన నాయకులను పక్కకు పెట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి ఏకగ్రీవం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంప్రమైజ్ చేసి మా పార్టీ మెంబర్ షిప్ ఉన్నవాళ్లకు అవకాశం కల్పించడంలో మంథని ఎమ్మెల్యే నీతిని ఆ పార్టీ నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. మైదుపల్లిలో పంతంగి లక్ష్మన్, చందనాపూర్‌లో కొండ శ్రీను, మహాదేవ్‌పూర్‌లో జువ్వాజి తిరుపతిలకు కండువా కప్పి కాంగ్రెస్ నాయకులను మోసం చేశాడన్నారు. చందనాపూర్‌లో బాబుమియా అనే నాయకులు అనేక ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ వేరే పార్టీ నాయకులతో కనీసం మాట్లాడడని, అలాంటి నాయకుడిని మోసం చేశాడని వాపోయారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే ఎలా మోసం చేస్తాడో గమనించా లన్నారు. మహదేవ్‌పూర్‌లో మొన్న రాత్రి గుడాల అరుణ అని ప్రకటించి మళ్లీ మరుసటి రోజున హసీనాబాను అని ప్రకటించారని, ఇలాంటి మోసా లపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపవాసం ఉండి సద్దులు తెచ్చుకుని ఆ కుటుంబం కోసం పని చేసిన వాళ్ల గొంతు కోస్తున్నారని, దుద్దిళ్ల శ్రీధర్‌ను గొప్పగా అనే మూరు&ఢలు ఇప్పటికైనా ఆలోచన చేయాలని హితవు పలికారు. అలాగే గాజులపల్లి, ఎగ్లాస్‌పూర్‌లాంటి అనేక గ్రామాల్లో ఇద్దరు ముగ్గరిని బరిలో నిలిపారని, పార్టీ రూల్స్ దాటితే చర్యలు అని ప్రకటన చేసిన మంత్రి ఇప్పటి వరకు ఎవరినైనా సస్పెండ్ చేశారా అని ప్రశ్నించారు.

## డీఆర్సీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నల్లగొండ :** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నాడు ఎన్నికల డీఆర్సీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసారు. గట్టుప్పల్ మండల డీఆర్సీ సెంటర్లో ఉదయమే పరిశీలన చేసారు. మొదటి విడత ఎన్నికలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టాట్యూటరీ/నాన్ స్టాట్యూటరీ పేపర్లు, ఇంకు, మెటీరియల్ తనిఖీ చేసారు. పి-ఓ డైరీని కచ్చితంగా నింపాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, ఓటర్ జాబితాపై మార్గదర్శకాలు ఇచ్చారు. టీ-పోల్ అప్లోడ్స్ సమయానికి చేయాలని ఆదేశం ఇచ్చారు. పోలింగ్ స్టేషన్ల వద్ద భద్రతకు పోలీసులతో సమన్వయం చేసుకోవాలి. సమస్యలు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కండక్టర్ పై దాడి

**జయశంకర్ భూపాలపల్లి** జిల్లా కేంద్రంలోఆర్టీసీ బస్సులో కండక్టర్ పై ప్రయాణికులు దాడి చేసారు. భూపాలపల్లి నుండి హనుమకొండ కు బయలుదేరిన ఎక్స్ ప్రెస్ బస్సు అంబేద్కర్ సెంటర్ లో ప్రయాణికుల కోసం ఆగింది. ఈ నేపథ్యంలో ఫుట్ బోర్డులో నిబడవద్దు అని కండక్టర్ అక్షయ్ ప్రయాణికులకు తెలపడంతో కండక్టర్ తో కొంతమంది ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. గొడవ కాస్త పెద్దది కావడంతో కండక్టర్ పై నలుగురు ప్రయాణికులు దాడి చేసార. దాంతో కండక్టర్ కంటి సమీపంలో స్వల్ప గాయం అయింది. వెంటనే బస్సు డ్రైవర్ ఆర్టీసీ బస్సును ప్రయాణికులతో పోలీస్ స్టేషన్ కు తరలించి దాడి చేసిన వ్యక్తుల పై ఫిర్యాదు చేసారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త దారుణ హత్య

**సూర్యాపేట :** నూతనకల్ (మం) లింగంపల్లిలో దారుణ హత్య జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల ముప్పేట దాడికి దిగారు. కర్రలు, రాళ్లతో 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై విచక్షణారహితంగా దాడి చేసారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. దాడిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తోపాటు 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన నేపథ్యంలో పోలీసులు గ్రామంలో మోహరించారు.

## త్వరలోనే ఉద్యోగాల ప్రకటన ఉంటుంది

**హైదరాబాద్ :** ఆర్ట్స్ కాలేజీ వద్దకి వచ్చిన తొలి సీఎంగా రేవంత్ రికార్డు సాధించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. రేవంత్ రావడం తట్టుకోలేక కొంతమంది డిస్టర్బ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలు బాగు పడడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదు. తమని గద్దె దించారని ఓయూ విద్యార్థులపై బీఆర్ఎస్ కి ఇంకా అక్కసు ఉంది. త్వరలోనే ఉద్యోగాల ప్రకటన ఉంటుంది. రాజకీయ నాయకుల ఉచ్చులో విద్యార్థులు పడకండని అయన అన్నారు.

## టాస్కా ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి.

**జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్.**

**జగిత్యాల :** నేడు డిసెంబర్ 11న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 9వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలని టాస్కా జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,గౌరవ అతిథిగా రాష్ట్ర సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ లు పాల్గొంటారని,విశిష్ట సీనియర్ సిటీజేన్లకు సన్మానాలు, వయోధికుల హక్కుల పరిరక్షణ పై టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా రావు,మాజీ ఎమ్మెల్సీ కోదండ రాం,తదితరుల ప్రసంగాలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, పూసాల అశోక్ రావు,ఎమ్.డీ.యాకూబ్,కట్ట గంగాధర్,నక్క ఇంద్రయ్య,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ తగలింది. సీఎం వాహనం క్యాంపస్‌లోకి ప్రవేశించగానే విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం సొంతంగా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడంపై మండిపడ్డారు.విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి తన వాహనంపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. ఇదిలావుంటే సీఎం ఓయూ సందర్శన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడే బారికేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను కట్టడి చేశారు

## బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామాగ్రికి కట్టుదిట్టమైన భద్రత

వికారాబాద్ జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీస్నేహ మెహ్రా, ఈరోజు బొంరాస్‌పేట్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ (ఆఖీఅ) కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ పర్యవేక్షణలో భాగంగా, ఎస్పీ గారు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ మరియు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డిలతో కలిసి ఎన్నికల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్ నిర్వహణ, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి, మరియు కమ్యూనికేషన్ ప్లాన్‌పై చర్చించారు.పోలీస్ అధికారులకు ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క బ్యాలెట్ బాక్స్ మరియు పోలింగ్ సామగ్రి ఆఖీఅ నుండి పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా చేరే వరకు తప్పనిసరిగా ఎస్కార్ట్ కల్పించి పర్యవేక్షించాలని ఆదేశించారు. రూట్ మొబైల్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ గారు, బందోబస్తులో అనుమానాస్పద వ్యక్తులు/వస్తువుల పట్ల అప్రమత్తత మరియు అత్యవసర పరిస్థితులలో స్పందించాల్సిన తీరు గురించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు కట్టుబడి ఉండాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి


**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. మొదటి విడతలో నేడు నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బిజినెస్


# హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లు తగ్గింపు

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరి చాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి. అయితే, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్బీఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి.ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 0.32 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 1.14 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ, ఆటో, ఫార్మా సహా చాలా రంగాల సూచీలు దాదాపు 1 శాతం మేర నష్టపోయాయి.అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, లాభాల స్వీకరణ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి 23 పైసలు బలపడి 89.82 వద్ద ముగిసింది.

## నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఉపాధి కల్పన, వ్యాపార విస్తరణ కోసం ఈ ప్రణాళికలను ప్రకటించింది. దిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. గత 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. భారతదేశ విస్తృత డిజిటల్, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతి వృద్ధి, ఉద్యోగ సృష్టి లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని వెల్లడించింది. అమెజాన్ ఇప్పటివరకు 12 లక్షల వ్యాపారాలను డిజిటలైజ్ చేసిందని, 2024లో సుమారు 2.8 మిలియన్ల మందికి ప్రత్యక్ష, పరోక్ష, సీజనల్ ఉద్యోగాలు లభించాయని పేర్కొంది. 2030 నాటికి అదనంగా 10 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుంది. "గత 15 ఏళ్లుగా భారత్ డిజిటల్ ప్రయాణంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. మా సంస్థ వృద్ధి.. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్, వికసిత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. భారత్‌లో చిన్న వ్యాపారాలకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అందించడంలో, లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, మేడ్ ఇన్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా మేం భారీగా పెట్టుబడులు పెట్టాం" అని అమెజాన్‌లో ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. కొత్త పెట్టుబడుల గురించి ప్రకటన చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక రెపో రేట్లను తగ్గించింది. మరోసారి 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించగా.. ప్రస్తుతం కీలక వడ్డీ రేట్లు 5.25 శాతానికి చేరాయి. ఈ ఏడాది ప్రారంభంలో 6.50 శాతంగా ఉండగా.. వరుసగా తగ్గిస్తూ వచ్చింది. ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు తగ్గించగా.. మళ్లీ ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. తర్వాత జూన్ నెలలో 50 బేసిస్ పాయింట్ల కోత విధించింది. ఇప్పుడు డిసెంబర్ 5న మరోసారి 25 బేసిస్ పాయింట్ల కోత విధించింది. ఇలా మొత్తంగా 10 నెలల వ్యవధిలో 125 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ క్రమంలోనే 6.50 శాతం నుంచి 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ క్రమంలోనే రెపో ఆధారిత రుణ రేట్లను బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ముందుగా బ్యాంక్ ఆఫ్ బరోడా రుణ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించగా.. ఆర్బీఐ బాటలోనే ఇతర ప్రముఖ బ్యాంకులైన ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా రుణ రేట్లు తగ్గించాయి. ఇప్పుడు మరో ప్రముఖ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ కూడా రుణ రేట్లు తగ్గించేసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను స్వల్పంగా తగ్గించింది. అంటే ఎంసీఎల్ఆర్‌కు లింక్ అయి ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లోన్ వడ్డీ రేట్లు తగ్గుతాయన్నమాట. లోన్ టెన్యూర్లను బట్టి 5 బేసిస్ పాయింట్ల వరకు తగ్గుముఖం పట్టింది. అంతకుముందు నవంబర్ నెలలోనూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు లోన్ వడ్డీ రేట్లను తగ్గించేసింది. ఇప్పుడు ఈ బ్యాంకులో అంతకుముందు ఎంసీఎల్ఆర్ రేంజ్ 8.35- 8.60 శాతంగా ఉండగా.. ఇప్పుడు 8.30 శాతం నుంచి 8.55 శాతానికి దిగొచ్చాయి. ఈ బ్యాంకులో హోం లోన్ రేట్ల విషయానికి వస్తే.. ఆర్బీఐ పాలసీ రేటుకు అదనంగా 2.40- 7.70 శాతం వరకు ఉంటాయి. అంతకుముందు ఇది 7.90-13.20 శాతంగా ఉండగా.. ఆర్బీఐ పాలసీ రేటు 5.25 శాతానికి తగ్గడంతో బ్యాంకులో హోం లోన్ వడ్డీ రేట్లు 7.65- 12.95 శాతానికి చేరనున్నాయి. సిబిల్ స్కోరు మెరుగ్గా ఉంటే.. తక్కువ అంటే కనీస వడ్డీ రేటుకే లోన్ లభిస్తుంది. రూ. 25 లక్షల హోం లోన్.. కనీసం 8 శాతం వడ్డీ రేటుతో.. 10 సంవత్సరాల టెన్యూర్‌తో తీసుకున్నామనుకుంటే.. అప్పుడు నెలకు ఈఎంఐ రూ. 30,332 చొప్పున పడుతుంది. ఇక్కడ టెన్యూర్ మొత్తానికి చూస్తే వడ్డీ రూ. 11.39 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తంగా రూ. 36 లక్షలు కట్టాలి. అదే టెన్యూర్ 15 ఏళ్లు పెట్టుకుంటే ఇక్కడ ఈఎంఐ రూ. 23,891 గా ఉంది. ఇక్కడ వడ్డీతోనే రూ. 18 లక్షలు కట్టాలి. 20 ఏళ్లకు అయితే నెలకు రూ. 20 వేలు ఈఎంఐగా ఉంది. మొత్తం వడ్డీ రూ. 25 లక్షలకుపైన పడుతుంది.

## మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుదల



హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్‌లో ఈరోజు గోల్డ్, సిల్వర్ ధరలు అసాధారణంగా పెరిగాయి. గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ పెరుగుదల కారణంగా ఈ మార్పు జరిగింది.పెట్టుబడిదారులు మరియు ఆభరణ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. ఈ పెరుగుదల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభావం చూపుతోంది. మార్కెట్ విశ్లేషకులు భవిష్యత్‌లో మరిన్ని మార్పులు రావచ్చని అంచనా వేస్తున్నారు.24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పెరిగాయి. 10 గ్రాముల గోల్డ్ రేటు మునుపటి రోజుకు పోలిస్తే రూ.870 పెరిగి రూ.1,30,310కు చేరింది. ఈ మార్పు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని కలిగించింది. ఆభరణాల మార్కెట్‌లో కొత్త కొనుగోళ్లు పెరగవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ఈ ధరలు దక్షిణ భారత మార్కెట్‌లలో ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఈరోజు గణనీయమైన ఎదుగుదల చూపాయి. 10 గ్రాములకు రూ.800 పెరిగి రూ.1,19,450కు చేరాయి. ఈ రకం బంగారం ఆభరణాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. మహిళలు మరియు కుటుంబాలు కొత్త డిజైన్‌లు కొనుగోలు చేయడానికి మరింత ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ స్థిరత్వం కోసం వ్యాపారులు రేట్లను రోజూ మానిటర్ చేస్తున్నారు. వెండి ధరలు కూడా ఈరోజు భారీగా పెరిగాయి, ఇది మార్కెట్‌లో మరో ఆకర్షణీయ అంశం. కిలోగ్రాముకు రూ.8,000 పెరిగి రూ.2,07,000కు చేరాయి. ఇందులో ఇండస్ట్రియల్ డిమాండ్ మరియు పెట్టుబడి ఆకర్షణ ప్రధాన కారణాలు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ధరలు దాదాపు సమానంగా ఉన్నాయి. భవిష్యత్‌లో ఈ ట్రెండ్ కొనసాగితే, మరిన్ని ఆర్థిక అవకాశాలు తలెత్తవచ్చు.

# స్పోర్ట్స్

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి విరాట్..

# ఆధిపత్యం కొనసాగించిన రోహిత్!



ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆధిపత్యం కొనసాగించారు. ఐసీసీ బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ రెండో స్థానానికి చేరుకున్నారు. ఇప్పటికే నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో విరాట్ కోహ్లీ అదుతేంగా బ్యాటింగ్ చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో రన్ మిషన్ ర్యాంకు గణనీయంగా మెరుగుపడింది. ప్రస్తుతం నెంబర్ వన్ ప్లేస్‌ను చేరుకునేందుకు విరాట్ కోహ్లీ.. అగ్రస్థానానికి చేరుకునేందుకు కేవలం ఎనిమిది రేటింగ్ పాయింట్ల దూరంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచుల్లో 302 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నది. సిరీస్‌లోని చివరి వన్డేలో కోహ్లీ అజేయంగా 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని రెండో ప్లేస్‌కు చేరుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేల్లో స్థిరంగా రాణిస్తూ తన నెంబర్ వన్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో 146 పరుగులు చేశాడు. కోహ్లీ, రోహిత్ ఇద్దరు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-2 ప్లేసుల్లో నిలిచారు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో ఉన్నాడు. మరో బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 10వ స్థానానికి చేరుకున్నాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలను మెరుగుపరుచుకొని 12వ ప్లేస్‌కు చేరాడు. ఇక బౌలింగ్ ర్యాంకుల్లో కుల్దీప్ యాదవ్ మూడు ర్యాంకులు మెరుగుపరుచుకొని మూడోస్థానంలో నిలిచాడు. టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియా బ్యాట్స్‌మెన్ యశస్వీ జైస్వాల్ మాత్రమే ఎనిమిది స్థానంలో నిలువగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 11వ స్థానం, రిషబ్ పంత్ 13వ స్థానాలకు చేరుకున్నారు. టెస్ట్ బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ ప్లేస్‌ని నిలబెట్టుకున్నాడు. ఆ తర్వాత మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ ఒక్కో స్థానాన్ని మెరుగుపరుచుకొని వరుసగా 12వ, 13వ, 14వ స్థానాల్లో నిలిచారు. అదే సమయంలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్వింటన్ డి కాక్, ఐడెన్ మార్క్‌రమ్, టెంబా బావుమా సైతం తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. అదే సమయంలో యాషెస్‌లో రెండు మ్యాచ్‌ల్లో 18 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడోస్థానానికి ఎగబాకాడు. పేలవమైన బ్యాటింగ్ కారణంగా హ్యారీ బ్రూక్ నాల్గో ప్లేస్‌కు పడిపోయాడు. కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్ ఒక్కొక్క స్థానం మెరుగుపరుచుకున్నారు.

## దినేశ్ కార్తీక్‌కు మరో కీలక పదవి



టీమిండియా మాజీ వికెట్‌కీపర్ బ్యాటర్ దినేశ్ కార్తీక్‌కు మరో కీలక పదవి దక్కింది. ద హండ్రెడ్ లీగ్ 2026 సీజన్ కోసం పురుషుల లండన్ స్పిరిట్ ఫ్రాంచైజీకి బ్యాటింగ్ కోచ్ మరియు మెంటర్‌గా ఎంపికయ్యాడు. హండ్రెడ్ లీగ్‌లో డీకే ఏ ఫ్రాంచైజీతో అయిన పని చేయడం (కోచ్‌గా) ఇదే మొదటిసారి. డీకే 2025 ఐపీఎల్ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో బ్యాటింగ్ కోచ్ మరియు మెంటర్‌గా చేరి, ఆ జట్టు మొదటి సారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే పోర్ట్‌ఫోలియోతో లండన్ స్పిరిట్‌తోనూ జతకట్టాడు. లండన్ స్పిరిట్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ (ఆర్సీబీ డైరెక్టర్ కూడా) డీకేను స్వాగతిస్తూ.. ఈ టీ20 ఫార్మాట్ స్పెషలిస్ట్ లండన్ స్పిరిట్‌లో చేరడం ఆనందకరం. అతని ఆలోచన విధానం ప్రత్యేకం. పొట్టి ఫార్మాట్లో డీకేకు ఉన్న అనుభవం, అతని ఉత్సాహం మా ఆటగాళ్లకు అమూల్యమవుతుందని అన్నారు. లండన్ స్పిరిట్‌తో ఒప్పందం అనంతరం డీకే భావోద్వేగానికి లోనయ్యాడు. లార్డ్స్‌లో ఇంగ్లీష్ సమ్మర్ గడపనుండటం చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. ఇదే గ్రౌండ్‌లో నేను భారత్ తరఫున తొలి మ్యాచ్ ఆడాను. చివరి టెస్ట్ కూడా ఇక్కడే ఆడాను. లండన్ స్పిరిట్‌తో కొత్త ప్రయాణం ప్రారంభించడం చాలా ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నాడు. 40 ఏళ్ల దినేశ్ కార్తీక్ భారత్ తరఫున మూడు ఫార్మాట్లలో కలిపి 180 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అలాగే ఐపీఎల్‌లో ప్రారంభ సీజన్ (2008) నుంచి 2024 ఎడిషన్ వరకు ఆడాడు. ఈ మధ్యలో అతను వేర్వేరు ఫ్రాంచైజీల తరఫున 257 మ్యాచ్‌లు ఆడాడు.

## అందువల్లే నేను తిరిగి మైదానంలో అడుగు పెట్టగలిగాను: హార్దిక్ పాండ్య



ఇంటర్నెట్ డెస్క్: సానుకూల ద ృక్పథమే తనను తిరిగి మైదానంలో అడుగుపెట్టేలా చేసిందని టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య అన్నాడు. దీనివల్లే గాయం తర్వాత తాను మరింత ద ృఢంగా పునరాగమనం చేశానని అతడు వివరించాడు. ఆసియా కప్ సందరరేగా గాయపడిన హార్దిక్ దాదాపు రెండు నెలల తర్వాత కటక్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టీ20లో కనిపించాడు. ఇటు బ్యాట్‌తోనూ, అటు బంతితోనూ రాణించాడు. ముఖ్యంగా బ్యాటింగ్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌తో టీమ్‌ఇండియా నిరీ?త 20 ఓవర్లలో 175 పరుగులు చేయడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో అతడు 28 బంతుల్లో 59లి పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బౌలింగ్‌లో రెండు ఓవర్లు వేసి 16 పరుగులిచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లో 101 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 'గాయం తర్వాత నేను మరింత ద ృఢంగా, మిన్నగా తిరిగి వచ్చాను. గాయాలు మనల్ని మానసికంగా పరీక్షిస్తాయి. స్ట్రాంగ్‌గా నిలబడటం వల్లే నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. నా మీద నాకు చాలా నమ్మకం ఉంది. నిజానికి మనల్ని మనం కచ్చితంగా నమ్మాలి. మనమీద మనకే విశ్వాసం లేనప్పుడు ఇతరులు మనల్ని ఎలా నమ్ముతారు' అని హార్దిక్ పాండ్య అన్నాడు. 'అలాగే మైదానంలోకి దిగిన తర్వాత ప్రతి క్షణం.. ఆటను ఆస్వాదించాలనుకుంటున్నా. జనాన్ని ఆకట్టుకునేలా ఆడాలనుకోవడమే నాకు అసలైన ప్రేరణ.

# భయపెట్టే 'ఈషా'



హర్రర్ థ్రిల్లర్ 'ఈషా' చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీవాస్ ఈనెల 25న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,'ఇది కేవలం హర్రర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ కూడా' అని తెలిపారు. 'ఈ సినిమాతో కచ్చితంగా భయపెడతాం. సినిమా చూసి రాత్రి పూట ఆంజనేయ దండకం చదువుతారు' అని బన్నీవాస్ చెప్పారు. 'సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ 'ఈషా'ని అద్భుతంగా తెరకెక్కించారు' అని వంశీ నందిపాటి చెప్పారు. హీరో త్రిగుణ్, హెబ్బా పటేల్, దర్శకుడు శ్రీనివాస్ మన్నె, నిర్మాత హేమ వెంకటేశ్వర రావు, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధృవన్, కెమెరామెన్ సంతోష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

# అద్దం ముందు భార్యాభర్తల రొమాన్స్




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది.ూూం సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'బెల్లా బెల్లా' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ సెకండ్ సింగిల్ 'అద్దం ముందు' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ పాటను మరింత మ్యాజికల్‌గా మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రీకరించిన.. 'అద్దం ముందు' సాంగ్ హస్బెండ్-వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్‌గా అలరిస్తోంది. ఇక ఈ సాంగ్ విజువల్ ఫీస్ట్‌లా ఉండగా.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ-డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నుకపండగలా ఉంది.

# మా అమ్మ మాట నిజమైంది



నటి పూర్ణ అవును, సీమటపాకాయ్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత 'అఖండ'లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి బ్లాక్ బస్టర్ హిట్ సాధించి తన పాపులారిటీని పెంచుకుంది. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరొవైపు డ్యాన్స్ షోలకు జడ్జిగా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే.. 2022లో అక్టోబర్‌లో దుబాయ్‌కి చెందిన జేబిఎస్ గ్రూప్ ఫౌండర్ షనిద్ అసిఫ్ ఆలీని పెళ్లి చేసుకుంది. వీరికి ఓ కొడుకు కూడా ఉన్నాడు. ఇక పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన పూర్ణ మళ్ళీ 'గుంటూరు కారం' మూవీలో కుర్చీ మడతపెట్టి సాంగ్‌తో రీఎంట్రీ ఇచ్చి దుమ్మురేపింది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న పూర్ణ రియాలిటీ షోస్‌లో పాల్గొంటుంది. తాజాగా, పూర్ణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇవ్వడంతో తన అనుభవాన్ని పంచుకుంటూ.. "మా అమ్మ కృషి, ప్రోత్సాహం వల్లే నేను డ్యాన్సర్‌గా మారాను. పెళ్లి చేసుకునేటప్పుడు కూడా మా అమ్మ లాగా నా నృత్యానికి మద్దతు ఇచ్చే పార్ట్‌నర్ ఇవ్వాలని దేవుడిని కోరుకున్నాను. నువ్వు కోరుకున్న కలలు నెరవేరేలా చూసే వ్యక్తి నీకు భర్తగా రావాలి అని మా అమ్మ నన్ను ఆశీర్వదించింది. అటు అమ్మ కల, ఇటు నా కల భగవంతుడు నిజం చేశాడు. నా భర్త సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ నా నృత్యానికి సపోర్ట్‌గా నిలిచారు. కులం, నేపథ్యం తేడాలు పట్టించుకోకుండా ఒక మనిషిగా, ప్రేమ, గౌరవం చూపించే ఆయన మంచి మనసుకు నేను ధన్యురాలిని" అని రాసుకొచ్చింది. ఇక అది చూసిన నెటిజన్లు పూర్ణ భర్తపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి పర్ఫార్మెన్స్‌లు ఇంకా చాలా చేయాలని కామెంట్లు పెడుతున్నారు.



# అఖండ 2'కు జరిగినట్లే కార్తీ మూవీకి కూడా?

గతవారం సరిగ్గా థియేటర్లలో విడుదలకు కొన్ని గంటలు ఉందనగా బాలకృష్ణ 'అఖండ 2' వాయిదా పడింది. ఈ చిత్ర నిర్మాతలు.. గతంలో తీసుకున్న డబ్బుని ఈరోస్ సంస్థకు సకాలంలో చెల్లించకపోవడమే దీనికి కారణం. అయితే కోర్ట్ బయటే సమస్య పరిష్కారమైంది. డబ్బంతా నిర్మాతలు చెల్లించడంతో అఖండ సీక్వెల్‌కి మార్గం సుగమమైంది. సేమ్ దీనిలానే కార్తీ చిత్రం కూడా రిలీజ్‌కి రోజు ముందు వాయిదా పడింది. కార్తీ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'వా వాతియర్'. తెలుగులో 'అన్నగారు వస్తారు' పేరుతో రిలీజ్ ప్లాన్ చేశారు. లెక్క ప్రకారం గతవారమే విడుదల కావాల్సింది. కానీ చిత్ర నిర్మాత జ్ఞానవేల్ రాజా.. కొన్నేళ్ల క్రితం అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి దగ్గర రూ.10 కోట్ల వరకు ఫైనాన్స్ తీసుకున్నారు. కానీ ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించలేకపోయారు. దీంతో వడ్డీలతో కలిపి ఆ మొత్తం ఇప్పుడు రూ.21.78 కోట్లకు చేరుకుంది. కొన్నిరోజుల క్రితమే అర్జున్.. మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించారు. దీంతో నిర్మాత జ్ఞానవేల్ రాజా.. అర్జున్ లాల్‌కి మొత్తం చెల్లించాలని గతవారమే ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ అదే విషయాన్ని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. సదరు మొత్తాన్ని చెల్లించేవరకు సినిమాని విడుదల చేయడానికి వీల్లేదంటూ ఆదేశాలు జారీ చేసింది. మరి జ్ఞానవేల్ రాజా.. ఈ మొత్తాన్ని రేపటిలోపు(డిసెంబరు 12) కడతారా లేదా అనేది చూడాలి? చూస్తుంటే 'అన్నగారు వస్తారు' వాయిదా పడినట్లే అనిపిస్తుంది. అన్నీ క్లియర్ అయిపోతే శనివారం (డిసెంబరు 13) విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. కార్తీ, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. రెండేళ్ల క్రితమే షూటింగ్ మొదలైనప్పటికీ అనివార్య కారణాల వల్ల రిలీజ్ ఆలస్యమవుతూ వచ్చింది. తీరా ఇప్పుడు విడుదల చేసేందుకు సిద్ధమైతే పాత అప్పుల కారణంగా కోర్ట్.. రిలీజ్‌పై స్టే విధించింది. మరి ఇప్పుడు నిర్మాత జ్ఞానవేల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి?

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108